# చీకటి నీడలు

*భార్గవీ రావు*

చీకట్లో నీడలెందుకుండవు?

రెండూ నలుపనా?
నీడలు జ్ఞాపకం లాంటివి
మాటకీ మౌనానికీ మధ్య
కదుల్తుంటాయి!
దానికి ఆలంబనకావాలి
ఉన్నా, స్పష్టంగా ఉండదు

ఊహలను అల్లుకుంటూ
అనుభవాల వంతెనపై నడుస్తుంటే

కురచగానో, పొడవుగానో
మన ముందూ - వెనగ్గా నడుస్తాయి

మానిన గాయాల్ని రేపుతాయి

గుండెల్ని తీయగా సలుపుతాయి

జీవితంలాగా! కానీ, వెనక్కివెళ్ళి

ఎంత వెలుగులో వెదుక్కున్నా

ఆ అనుభవాలని మళ్ళీ జీవించలేము

కానీ జీవితం వెలుగుచీకట్ల కలయిక

వెలుగు జారిపోకముందే
నీడల్ని, స్పష్టంగా గుర్తుంచుకోవాలి

మరోజన్మలోనైనా ఆ జ్ఞాపకాల్లో

జీవించవచ్చు - మంచి నేస్తాలుదొరకొచ్చు

అనుకుంటాంకదా - మనకు దొరికిన

'మంచి ' వన్నీ పూర్వజన్మసుకృతాలని!

- భార్గవీ రావు